RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 265 బుధవారం, అక్టోబర్ 14, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

భారత ఆర్థిక వృద్ధిరేటు చైనా కంటే మెరుగ్గా ఉంది

దిల్లీలో బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ,



దిల్లీ: భారతదేశ ఆర్థిక వృద్ధిరేటు చైనా కంటే మెరుగ్గా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం అన్నారు. దిల్లీలో బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ, ప్రస్తుతం భారత ఆర్థిక వృద్ధిరేటు 7 శాతంగా ఉందని అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి సాధికారత కల్పించడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పెట్టుబడులకు భారత్ సరైన గమ్యస్థానం అవుతుందని, డిజిటల్ నైపుణ్యాలు భారత్‌కు గేమ్ ఛేంజ ర్‌గా నిలుస్తాయని అన్నారు.సాధికారతకు శక్తి అనే దృక్పథంతో తాను బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకా నమీ ఫోరమ్‌కు వచ్చానని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం అన్నారు. అధికారం ఎవరి చేతిలో ఉందనేది ముఖ్యం కాదని, ప్రజల ప్రయోజనం కోసం దానిని ఎలా వినియోగిస్తున్నారనేదే అసలు ప్రశ్న అని ఆయన పేర్కొన్నారు. సాంకేతికత, డేటా, జ్ఞానం, ఆవిష్కరణలు శక్తి వనరులుగా ఆవిర్భవించాయని, లక్షలాది మందికి అవకాశాలు కల్పించడానికి వాటిని ఉపయోగించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. తొలి సారిగా ఈ ఫోరమ్‌ను భారత్‌లో నిర్వ హించాలన్న నిర్ణయాన్ని మోదీ స్వాగతించారు. "ఏటా ఈ ఫోరమ్‌లో మనం ఆర్థిక వ్యవస్థ, ఇంధనం మొదలైన వాటి గురించి చర్చిస్తాం. తొలి సారిగా ఇది భారత్‌లో జరుగుతోంది. మైఖేల్ ఎంచుకున్నారు" అని ప్రధాని మోదీ అన్నారు.

రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందే

- నేతలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

●దిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

●దిల్లీలో అందుబాటులో ఉన్న నేతలతో పీసీసీ అధ్యక్షుడితో కలిసి సమావేశమయ్యారు.



హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న కరవు, విద్యుత్ కొరత, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తదితర అంశాలపై నేతలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. దిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దిల్లీలో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం, పీసీసీ అధ్యక్షుడు సమావేశమయ్యారు. గంటకుపైగా కొనసాగిన సమావేశంలో వివిధ అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో మంత్రులు, ఎమెల్యేలు సైతం పాల్గొన్నారు.రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందేగ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని, రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రులకు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు దిశానిర్దేశం చేశారు. ఎవరి పరిధిలో వాళ్లు గట్టిగా పని చేయాలని, పట్టభద్రుల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని సీఎం స్పష్టం చేశారు. ఓటర్ల నమోదు నుంచి పోలింగ్ వరకు ప్రతి విషయంలోనూ ప్రత్యేక దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి నాయకులకు సూచించారు.నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, హైదరాబాద్ రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల పట్టభద్రుల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా సామా రామ్మోహన్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. ఇప్పటికే ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రారభించడంతోపాటు ఆయా నాయకులతో సమావేశమవుతూ తమ గెలుపునకు కృషి చేయాలని కోరుతున్నారు.కార్యాచరణతో ముందుకెళ్లాలిమంత్రులు, ఎమ్మెల్యేలతో గంటకు పైగా జరిగిన సమీక్ష సమావేశంలో పట్టభద్రుల ఎన్నికలతోపాటు రాష్ట్రంలోని కరవు పరిస్థితులు, విద్యుత్తు కొరత లాంటి అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశాలపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ఎక్కడక్కడ తిప్పి కొట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఎన్నికలు జరుగుతున్న ఆరు ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు సమన్వయంతో పని చేయాలని, రెండు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా ఇప్పటి నుంచే కార్యాచరణతో ముందుకెళ్లాలని సీఎం సూచించారు. పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్?లు నేతలకు దిశానిర్దేశం చేశారు.

సైబర్ నేరగాళ్ల కొత్త ప్లాన్ - 'నో' అని రిప్లై ఇచ్చినా

మీ బ్యాంకు ఖాతా ఖాళీ



హైదరాబాద్ :మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నారు. రోజుకో కొత్త రీతిలో మోసాలకు పాల్పడుతున్నారు. ఓటీపీలు లేకుండా, లింకులను క్లిక్ చేయకుండానే ఖాతాలోని నగదును కాజేస్తున్నారు. నిరంతరం సైబర్ నేరగాళ్లపై నిఘా ఉంచినా, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నా నేరగాళ్లు రోజుకో కొత్త మార్గంలో ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు. విదేశీ నంబర్ల నుంచి వాట్సప్‌కు మెసేజ్‌లు పంపి, బ్యాంకు ఖాతాలను ఖాళీచేస్తున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. బాధితులు ఓటీపీలు షేర్ చేసినా, లింక్‌లను క్లిక్ చేసినా, సైబర్ నేరగాళ్ల నుంచి వాట్సాప్ ద్వారా వచ్చిన మెసేజ్‌లకు కేవలం నో (చీశీ) అని సమాధానం ఇచ్చినా నష్టపోయే ప్రమాదం ఉందని అప్రమత్తం చేశారు.ఎలా మోసాలు చేస్తున్నారంటేగుర్తుతెలియని, అంతర్జాతీయ ఫోన్? నంబర్ల నుంచి బాధితుల వాట్సప్? నంబరుకు సందేశాలు పంపుతారు. మీ బ్యాంకు ఖాతా నుంచి కొంత సొమ్ము డెబిట్ అయిందని, నేరగాళ్లు నకిలీ మెసేజ్?లు పంపుతారు. వీటిని చూసి బాధితులు ఆందోళన చెందుతారు. ఈ పరిస్థితులను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటారు. 'ఈ లావాదేవీని మీరు చేయకుంటే నో అని రిప్లై ఇవ్వండి' అని ఇంకో మెసేజ్ పెడతారు. నగదు కోల్పోయామనే బాధలో ఉన్న వ్యక్తులు, పూర్తి సమాచారం తెలుసుకోకుండా వెంటనే 'నో' అని రిప్లై ఇస్తున్నారు. దీంతో వెంటనే వారి ఖాతాలోని సొమ్మంతా క్షణాల్లో మాయమవుతోంది.'నో' అని పంపగానే లింక్‌యాక్టివేట్‌ఈ తరహా ఆన్‌లైన్ మోసాలను సాంకేతిక భాషలో 'ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్‌అటాక్' అంటారని సజ్జనార్? పేర్కొన్నారు. రెండోసారి పంపించే మెసేజ్‌లో పైకి కనిపించని (హిడెన్) లింక్స్ ఉంటాయని, వాటికి మాల్‌వేం స్ట్రిప్ట్‌లు ఉంటాయన్నారు. మ అవి యాక్టివేట్ అవుతాయని వివరించారు.ఆపై ఫోన్‌ను నేరగాళ్లు సులువుగా హ్యాక్ చేస్తారని వెల్లడించారు. ఆపై బ్యాంకు ఖాతాలోని సొమ్మును సులువుగా కాజేస్తారని పేర్కొన్నారు.

ఎన్నికల్లో గెలవలేక రాజ్యంగ సంస్థలపై

దండయాత్ర.



ఢిల్లీ, అక్టోబర్ 13: దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ చేస్తున్న నిరసన డ్రామాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ తన స్థాయి మరిచిపోయి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో లోక్‌సభ స్పీకర్ రాజీనామా అన్నారని.. ఇప్పుడు సీఈసీ రాజీనామా అంటున్నారని అన్నారు. ప్రధాని మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై ఆరోపణలు చేస్తున్నారని.. చివరికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గద్దెదిగాలని కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతోందని మండిపడ్డారు.సుప్రీంకోర్టు సీజేఐ రాజీనామా చేయాలనడం శోచనీయమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. వేలాదిగా సుప్రీం కోర్టుకు వెళ్లి న్యాయమూర్తులపై ఒత్తిడి తెచ్చి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలలో గెలవడం చేతగాక రాజ్యాంగ సంస్థలపై దండయాత్ర చేస్తున్నారని విరుచుకుపడ్డారు. 60 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ మానసికస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రజల మద్దతు లేకుండా అనేక ఏళ్లుగా వరుసగా ఓడిపోతుంటే దానికి ఎన్నికల సంఘం ఏ విధంగా బాధ్యత తీసుకుంటుందని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిని బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు.

ఏజెన్సీలోని కానిస్టేబుల్ పోస్టుల్లో ఎస్టీలకు

75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి



హైదరాబాద్ :

తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ పోస్టుల్లో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెల ంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవి త డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆమె కోరారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1988లో జారీ చేసిన జీవో 109, తెలంగాణ ఏర్పడిన తర్వాత 2018లో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ 49 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని కవిత పేర్కొన్నారు. అయితే, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల జారీ చేసిన 2026 పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో ఈ నిబంధనను అమలు చేయలేదని ఆమె ఆరోపించారు. దీనివల్ల ఆదివాసీ, గిరిజన యువత కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.గతంలో 2015, 2018, 2022 సంవత్సరాల్లో విడుదలైన కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీ, గిరిజన యువతకు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తుచేశారు. కానీ, 2026 నోటిఫికేషన్‌లో ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ నిర్ణయంతో ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని గిరిజన యువత 400కు పైగా కానిస్టేబుల్ పోస్టులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

సింగరేణిలో 15 రోజుల్లో కారుణ్య నియామకాలు

హైదరాబాద్, అక్టోబర్ 13:

సింగరేణిలో 38,738 మంది పర్మనెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు 29,715 మంది పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వారి సంక్షేమం కోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిలో కారుణ్య నియామకాలను 15 రోజుల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. మారుపేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోందని.. ఇకపై సింగరేణిలో ఏరియా ఆస్పత్రుల్లోనే మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ పరీక్షలు చేసే సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.కరోనా సమయంలో విధులకు హాజరుకాకుండా డిస్మిస్ అయిన వారిని విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. వన్ టైమ్ ఆప్షన్ కింద వారికి అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. సింగరేణికి చెందిన 1250 ఎకరాల్లో జీవో 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తామన్నారు. ఇప్పటికే ఆక్రమణలో ఉన్న వారిలో అర్హులకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. హౌసింగ్ కాలనీ నిర్మించి కార్మికులకు అందిస్తామని.. కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తామని చెప్పారు. నెహ్రూ హౌసింగ్ కాలనీ పేరిట ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు.ఏరియా హాస్పిటల్స్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా



అభివృద్ధి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతాల్లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

'చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారు'

- హూతీల దాడులపై ట్రంప్ ఫైర్



అమెరికా:సౌదీ అరేబియాపై యెమెన్‌కు చెందిన హూ తీ తిరుగుబాటుదారులు వరుస దాడులకు పాల్పడుతుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. హూతీలు చాలా దారుణంగా వ్యవహరి స్తున్నారని, వారి చర్యలు ఏమాత్రం ఆమోద యోగ్యం కాదని వ్యాఖ్యానించారు. మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

హరీశ్ రావు మామ హనుమంతరావుకు

హైకోర్టులో ఊరట



హైదరాబాద్ :బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మామ మాధవరావు హనుమంతరావుకు సంబంధించిన భూవివాదం కేసులో తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని అధికారులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట గ్రామంలోని 3.22 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుందంటూ సెప్టెంబర్ 29న రెవెన్యూ అధికారులు హనుమంతరావుకు షోకాజ్ నోటీసు ఇచ్చారు. ఈ నోటీసును సవాలు చేస్తూ ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ పిటిషనర్‌ను ఆ భూమి నుంచి ఖాళీ చేయించడం వంటి చర్యలకు పాల్పడవద్దని ఆదేశించారు.పిటిషనర్ తరఫున సీనియర్ కౌన్సిల్ జె. రామచంద్రరావు వాదనలు వినిపిస్తూ... తన క్లయింట్ చాలా ఏళ్ల క్రితమే పట్టాదారు నుంచి చట్టబద్ధంగా భూమిని కొనుగోలు చేశారని కోర్టుకు తెలిపారు. ముందుగానే ఒక నిర్ణయానికి వచ్చి ఈ నోటీసులు జారీ చేశారని వాదించారు. వాదనలు విన్న న్యాయస్థానం, ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించింది. అనంతరం కేసు తదుపరి విచారణను నవంబర్ 2వ తేదీకి వాయిదా వేసింది.

నిధులన్నీ కొడంగల్ కేనా...

- మిగతా నియోజకవర్గాలను పటించుకోరా
- నూతన జిల్లా ఏర్పాటుతో ఎం ప్రయోజనం
- ఉద్యమకారుడు బీజేపీ నాయకుడు ముకుంద నాగేశ్వర్



వికారాబాద్, అక్టోబర్ 14 (తెలంగాణ డైలీ న్యూస్) :

నూతన జిల్లాగా వికారాబాద్‌ను ఏర్పాటు చేసినా స్థానిక ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీజేపీ నాయకుడు ముకుంద నాగేశ్వర్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కన్నీళ్లే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నరేళ్ల టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పాలనలో నిధులు, నీళ్లను సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కు తరలించగా, ప్రస్తుత ముఖ్యమంత్రి వికారాబాద్ జిల్లా పేరుతో నిధులను కొడంగల్ ప్రాంతానికే తరలించుకు పోతున్నారని ఆరోపించారు. జీవో నంబర్ 317 వికారాబాద్ జిల్లా నిరుద్యోగులకు, యువతకు శాపంగా మారిందన్నారు. పార్టీలు మారి అధికారాన్ని అనుభవించిన మాజీ మంత్రులు మహేందర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూర్ ప్రాంతాలకు ఎలాంటి మేలు జరగలేదని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల ద్వారా జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేదని, భవిష్యత్తులో నీళ్లు వస్తాయనే నమ్మకం కూడా కలగడం లేదన్నారు. పాలనా సౌలభ్యం కోసం పరిగిని రెవిన్యూ డివిజన్‌గా చేయలేదని, కంకల్, దిర్సంపల్లి-దాదాపూర్, మరికల్, వెన్నచెడ్, తట్టేపల్లి వంటి నూతన మండలాలను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించారని పేర్కొన్నారు.పరిగిలో శంకుస్థాపన చేసిన రైతు బజార్, మోడల్ వెజ్-నాన్ వెజ్ మార్కెట్ భవనాలు ఇప్పటికీ పూర్తి కాలేదని, లక్నాపూర్ ప్రాజెక్ట్ సుందరీకరణ, పూడికతీత పనులు అసంపూర్తిగానే ఉన్నాయని చెప్పారు. జాతీయ రహదారి పనులు తీవ్ర జాప్యంతో సాగుతున్నాయని విమర్శించారు. పరిగిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయలేదని, ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భవనాన్ని కూడా నిర్మించలేదన్నారు. గత ప్రభుత్వ హామీలైన పరిగి పాలిటెక్నిక్ కళాశాల, తాండూరు కంది బోర్డు, స్టోన్ క్రషింగ్ పరిశ్రమల ఏర్పాటుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ప్రస్తుత పాలనలో ముఖ్యమంత్రి వేల కోట్ల నిధులను కొడంగల్‌కే ఖర్చు పెడుతున్నారని, అందులో 10 శాతం నిధులు కూడా పరిగి, తాండూర్, వికారాబాద్ ప్రాంతాలకు కేటాయించకపోవడం విచారకరమన్నారు. అభివృద్ధి, ప్రజా సమస్యలపై అవగాహన లేని నాయకత్వమే ప్రాంతీయ అభివృద్ధికి శాపమని ముకుంద నాగేశ్వర్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నూతన ఉద్యమ నాయకత్వాన్ని చట్టసభలకు పంపాలని కోరారు.

బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం..

- పరిగి మునిసిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్



పరిగి, అక్టోబర్ 14 (తెలంగాణ డైలీ న్యూస్) :

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ మరియు నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ అత్యంత ఘనంగా నిర్వహించు కోవాలని మునిసిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పట్టణ ప్రజలకు ఆమె బతుకమ్మ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. తీరొక్క పూలతో అందంగా అలంకరించి పూజలు చేసే తెలంగాణ సాంస్కృతిక ఆచారమైన బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా జరిగే బతుకమ్మ నిమజ్జన కార్యక్రమం కోసం స్థానిక కొత్త కుంట చెరువులో పురపాలక సంఘం (మునిసిపాలిటీ) ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రానున్న విజయదశమి వేడుకల కోసం ఆలయాల వద్ద అన్ని ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు వె వెల్లడించారు. ధ్వజారోహణం, రావణా దహనం వంటి కార్యక్రమాలను హిందూ ఉత్సవ సమితితో కలిసి విజయవంతం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పట్టణంలోని మహిళలు ప్రజలందరూ పెద్ద ఎత్తున బతుకమ్మ మరియు విజయదశమి వేడుకల్లో పాల్గొని పండుగను విజయవంతం చేయాలని కోరారు. దుర్గామాత దీవెనలతో పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్ పేరుతో బురిడీ..

ముగ్గురు సైబర్ కేటుగాళ్ల అరెస్ట్...

- నకిలీ విజేతల వీడియోలు, మనీ వోచర్లతో మోసాలు..
- ఫేస్‌బుక్ ప్రకటనలు చూసి మోసపోవద్దు



వికారాబాద్, అక్టోబర్ 14 (తెలంగాణ డైలీ న్యూస్) :

ఫేస్‌బుక్‌లో ఆన్‌లైన్ గేమింగ్, పెట్టుబడుల పేరుతో మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జిల్లా సీసీఎస్ అధికారులు హెచ్చరిం చారు. అపరిచిత వ్యక్తులు సోషల్ మీడియాలో పెట్టే ప్రకటనలు, నకిలీ విజేతల వీడియోలు, డబ్బులు గెలుచుకున్నట్లు చూపించే వోచర్లను నమ్మి డబ్బులు పంపవద్దని స్పష్టం చేశారు. వికారా బాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశానుసారం నిర్వహించిన మీడియా సమావేశంలో సిసిఎస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గట్టనపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఫేస్‌బుక్‌లో 'కళ్యాణ్ మార్నింగ్' పేరుతో ఉన్న ఆన్‌లైన్ గేమింగ్ ప్రకటనను చూసి మోసపోయినట్లు పోలీసులు తెలిపారు. ప్రాసెసింగ్ ఫీజు, సర్వీస్ ఛార్జీలు, జీఎస్టీ తదితర పన్నుల పేరుతో విడతలవారీగా బాధితుడి నుంచి రూ.1,58,300 వసూలు చేశారు. 'కళ్యాణ్ మార్నింగ్', 'మిలన్ మార్నింగ్', 'శ్రీదేవి' పేర్లతో రూ.2,65,000 గెలుచుకున్నట్లు నకిలీ మనీ వోచర్లు పంపి నమ్మించారని విచారణలో తేలింది. మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930లో, అనంతరం కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో క్రైమ్ నంబర్ 35/2026తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో దర్యాప్తును వేగవంతం చేసిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్ బృందం కామారెడ్డి పట్టణ బస్ స్టాండ్ ప్రాంతంలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుంది. వారి నుంచి ఒక కారు, పలు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇదివరకే కొందరు నిందితులను అరెస్ట్ చేయగా, మిగిలినవారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.సులభంగా డబ్బు సంపాదించవచ్చనే ఆశతో అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, ఏదైనా ఆన్‌లైన్ ప్రకటన కనిపించినప్పుడు దాని నిజానిజాలను పరిశీలించిన తర్వాతే ముందడుగు వేయాలని ఎస్పీ సూచించారు. ఇలాంటి సైబర్ నేరాల పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో అవగాహన కల్పించాలని కోరారు.

ఓట్ల తొలగింపుపై ఆరోపణలు సరికాదు..

- బీజేపీ జిల్లా ఐటీ ఇన్-ఛార్జ్ రవీందర్ కంకల్



?పూడూర్, అక్టోబర్ 14 (తెలంగాణ డైలీ న్యూస్) :

ప్రజాస్వామ్యంలో ఆరోపణలు చేయడం చాలా సులభమని, అయితే వాటిని ఆధారాలతో నిరూపించడమే అత్యంత ముఖ్యమని బీజేపీ వికారాబాద్ జిల్లా ఐటీ ఇన్-ఛార్జ్ రవీందర్ కంకల్ పేర్కొన్నారు. ఓటు హక్కు రక్షణకు, ఎన్నికల ప్రక్రియ పారదర్శకతకు తమ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. ?కేవలం రాజీనామాలు డిమాండ్ చేయడం వల్ల ఏ సమస్యకూ పరిష్కారం లభించదని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకవేళ ఓటర్ల జాబితాలో పొరపాట్లు ఉన్నాయని భావిస్తే, వాటిని నిర్దిష్టంగా గుర్తించి సరిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. అదే సమయంలో ప్రజల్లో నమ్మకం పెరిగేలా ఎన్నికల కమిషన్ కూడా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని కోరారు. ప్రజాస్వా మ్యం అనేది కేవలం రాజకీయ పార్టీల మధ్య జరిగే పోరాటం కాదని, అది ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడే ఒక వ్యవస్థ అని రవీందర్ కంకల్ అన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడం కంటే వాస్తవాలు, ఆధారాలు మరియు రాజ్యాంగబద్ధమైన పరిష్కారాలకే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలను వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని సరైన ఆధారాలతో నిరూపించాలి. అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును భద్రపరచాలి. ఎన్నికల కమిషన్ స్వతంత్రత, పారదర్శకత మరియు ప్రజల విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

రాకంచర్ల, సోమన్‌గుర్తి దగ్గర నూతన రిక్వెస్ట్ బస్ స్టాప్‌లు..

- ప్రయాణికుల సౌకర్యమే మా లక్ష్యం
- పరిగి డిపో మేనేజర్
- ప్రజలకు తీరిన రవాణా కష్టాలు..
- రాకంచెర్ల పెంటయ్య,



పూడూరు, అక్టోబర్ 14 (తెలంగాణ డైలీ న్యూస్) :

మండల ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. మండలంలోని రాకంచర్ల, సోమన్‌గుర్తి గ్రామాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రెండు రిక్వెస్ట్ బస్ స్టాప్‌లను సోమవారం పరిగి డిపో మేనేజర్ ఇషాక్ బిన్ మొహమ్మద్ ఘనంగా ప్రారంభించారు. ?రాకంచర్ల సర్పంచ్, పరిగి డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పెంటన్న వినతి మేరకు ఈ రిక్వెస్ట్ బస్ స్టాప్‌లను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పెంటన్న పలుమార్లు డిపో మేనేజర్‌ను కలిసి విన్నవించడంతో ఈ కార్యక్రమం సాకారమైంది. డిపో మేనేజర్ స్వయంగా రెండు స్టాప్‌లను సందర్శించి ప్రారంభించారు. ఇకపై పరిగి డిపోకు చెందిన అన్ని బస్సులు ఈ రెండు రిక్వెస్ట్ స్టాప్‌లలో ఆగి ప్రయాణికులను ఎక్కించుకోవాలని, దిగే వారిని దింపాలని అధికారులను సూచించారు. అనంతరం ప్రయాణికుల సమస్యను వేగంగా పరిష్కరించిన డిపో మేనేజర్, ను రాకంచెర్ల పెంటయ్య, శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.



– రద్దీ ఎక్కువ ఉన్న స్టాప్ ల దగ్గర బస్సులు తప్పకుండా ఆపాలి..

ప్రయాణికులు ఎక్కువగా నిలుచుండే షాపుల దగ్గర బస్సులు తప్పకుండా ఆపాలని ఆదేశించిన పరిగెట్టిపో మేనేజర్ ఇషాక్ బిన్ మొహమ్మద్ తెలిపారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రయాణి కులకు రవాణా సౌకర్యం మరింత సులభతరం చేయడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశం. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే స్టాపుల వద్ద బస్సులు నిలపడం వలన ఆర్టీసీ డిపోకు ఆదాయం పెరగడమే కాకుండా, ప్రజలకు కూడా మెరుగైన, సౌకర్యవంతమైన సేవలు అందించినట్లవుతుంది. గ్రామీణ ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు ఈ బస్సు సౌకర్యాన్ని విరివిగా ఉపయోగించుకో వాలి. డ్రైవర్లు, కండక్టర్లు తప్పనిసరిగా ఈ రిక్వెస్ట్ స్టాప్‌లలో బస్సులను ఆపి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి" అని పేర్కొన్నారు.

– ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. పెంటయ్య

పూడూరు మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు స్టాప్లను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరిన అధ్యక్షులు రాకంచెర్ల పెంటయ్య, ఈ సందర్భంగా ? పెంటయ్య మాట్లాడుతూ...గత కొంతకాలంగా రాకంచర్ల, సోమన్‌గుర్తి పరిసర ప్రాంతాల ప్రజలు, విద్యార్థులు నిత్యం ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే స్పందించారు. అడిగిన వెంటనే ప్రజా అవసరాలను గుర్తించి, ఆర్టీసీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తూ ఈ రిక్వెస్ట్ బస్ స్టాప్‌లను మంజూరు చేసిన డిపో మేనేజర్‌కు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ బస్ స్టాప్‌ల ఏర్పాటు ద్వారా స్థానిక ప్రయాణికుల రాకపోకల సమయం, శ్రమ ఎంతో ఆదా అవుతాయి. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ రవాణా వ్యవస్థ అయిన ఆర్టీసీని ఆదరించాలని" కోరారు.ఈ కార్యక్రమంలో కేరెళ్లి సర్పంచ్, పరిగి డిపో ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ ప్రసాద్, సీనియర్ యూనియన్ నాయకులు గోపాలకృష్ణ, మక్బూల్, చంద్రయ్య, శ్రీనివాస్, సుధాకర్ బాబు, పూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు పర్వతాపూర్ మహిళా సమైక్య, బి.సి. భవనాల ప్రారంభోత్సవం

- స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎంపీ అరుణమ్మ, రాక



?కొండుర్గ్, అక్టోబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :

కొండుర్గ్ మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమైక్య భవనం, బి.సి. కుల భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం 9:00 గంటలకు నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ బోయ అశోక్ తెలిపారు. ?ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణ హాజరై భవనాలను ప్రారంభించను న్నారు. గ్రామ అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ నిర్మించిన ఈ భవనాల ప్రారంభోత్సవానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సర్పంచ్ బోయ అశోక్ కోరారు.

చాకలి ఐలమ్మ విగ్రహ ధ్వంసం బహుజనుల ఆత్మగౌరవంపై దాడి

- బిఎంపి పార్టీ జిల్లా అధ్యక్షులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే పరిగి ఘట్యా నాయక్,



పరిగి, అక్టోబర్ 14 (తెలంగాణ డైలీ న్యూస్) : మెదక్ జిల్లాలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని బిఎంపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే పరిగి ఘట్యా నాయక్, తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. ?ఈ ఘటనకు పాల్పడిన వారిని ప్రభుత్వం వెంటనే గుర్తించి, అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాలు ఎదుగుతున్న సమయంలో ఇలాంటి ఘటనలు జరగడం ఆందోళనకరమని అన్నారు. విగ్రహాలను ధ్వంసం చేయడం ద్వారా ఆ మహనీయుల చరిత్రను గానీ, వారు చూపిన పోరాట మార్గాన్ని గానీ ఎవరూ చెరిపివేయలేరని స్పష్టం చేశారు. విగ్రహాలను కూల్చగలరేమో కానీ, బహుజనుల ఆత్మగౌరవాన్ని కూల్చలేరు. అని ఆయన పేర్కొన్నారు. చేతైతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కోవాలి కానీ, చాటుమాటుగా విగ్రహాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అని విమర్శించారు. మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇలాంటి ఘటన జరగడం సిగ్గుచేటని, ప్రభుత్వ నిర్లక్ష్యమే దీనికి కారణమని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో మహనీయుల విగ్రహాలకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆర్భాటాలు ఆపి... పాఠశాలల సమస్యలు తీర్చండి..

- **మరుగుదొడ్లు లేవు... ప్రహరీ గోడలేవు... నిధుల ప్రచారాలు**
- **బాత్రూంల దగ్గర క్యూలు... విద్యార్థులకు తప్పని కష్టాలు..**
- **మూడేళ్లుగా వినతులిచ్చినా పట్టించుకోని పరిస్థితి..**
- **అన్ని పాఠశాలలకు నిధులు కేటాయించి ప్రచారాలు చేసుకోండి**
- **బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి. శ్రావణ్ కుమార్ రెడ్డి**


పరిగి, అక్టోబర్ 14 (తెలంగాణ డైలీ న్యూస్) :
అన్ని పాఠశాలల అభివృద్ధికి నిధులు తెచ్చిన తర్వాతే ప్రచారాలు చేసుకోవాలి. ఒక బడికి నిధులు తెచ్చి సామాజిక మాధ్యమాల్లో ఆర్భాటాలు చేయడం సరికాదు ?జిల్లా పరిషత్ నంబర్ 2 పాఠశాలలో బాత్రూంల దగ్గర క్యూ నిలబడుతున్న విద్యార్థినులు, కూరగాయల మార్కెట్ బహిరంగ ప్రదేశాలకు మూత్ర విసర్జనకు వెళ్తున్న బాలురు, పాఠశాలల సమస్యలను గాలికొదిలేసిన ఎమ్మెల్యే తీరుపై బి. శ్రావణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో పబ్లిక్ స్కూల్ నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడంపై ఎమ్మెల్యే ప్రచారాలు చేసుకోవడాన్ని భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు బి. శ్రావణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా తప్పుపట్టారు. విద్యాసంస్థల అభివృద్ధికి నిధులు తీసుకురావడం ఆహ్వానించదగిన పరిణామమే అయినప్పటికీ, నియోజకవర్గంలో దశాబ్దాలుగా నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు పడుతున్న తీవ్ర అవస్థలను పట్టించుకోకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. ఒకే ఒక్క బడికి నిధులు తెచ్చి సామాజిక మాధ్యమాలలో వీడియోలు చిత్రీకరించు కుంటూ గొప్పలు చెప్పుకోవడం కాదని, నియోజకవర్గంలోని అన్ని బడుల సమస్యలను తీర్చినప్పుడే నిజమైన అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు.

- రెండే రెండు మరుగుదొడ్లు... క్యూలో నిలబడుతున్న విద్యార్థినులు

పరిగి పట్టణంలో ఉన్నటువంటి మొదటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక భాగంలో నడుస్తున్న జిల్లా పరిషత్ నంబర్ 2 పాఠశాలలో ప్రస్తుతం అత్యంత దయనీయమైన పరిస్థితులు నెలకొన్నాయని శ్రావణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయ లు ఉన్నప్పటికీ, అందరికీ కలిపి కేవలం రెండే రెండు మరుగుదొడ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విశ్రాంతి సమయంలో విద్యార్థినులు బాత్రూంల దగ్గర సుదీర్ఘంగా క్యూ వరుసలలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ కేంద్రంలో విద్యార్థినులకు ఇటువంటి పరిస్థితి ఎదురవ్వడం తీవ్ర విచారకరమని, పాలకులు సిగ్గుపడాల్సిన విషయమని దుయ్యబట్టారు.

- కూరగాయల మార్కెట్లో బహిరంగ మూత్ర విసర్జన:

బడిలో సరిపడా శౌచాలయాలు లేకపోవడంతో మగపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మూత్ర విసర్జన కోసం పక్కనే ఉన్న కూరగాయల మార్కెట్ లోని బహిరంగ ప్రదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని శ్రావణ్ కుమార్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు కనీసం శౌచాలయ వసతి కూడా కల్పించలేని స్థితిలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉండడం శోచనీయమని పేర్కొన్నారు.



- అసంపూర్తిగా భోజన శాల నిర్మాణం

ఈ పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనం కోసం తలపెట్టిన భోజన శాల నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిందని శ్రావణ్ కుమార్ రెడ్డి ఎండగట్టారు. భోజన శాల పనులు పూర్తి కాకపోవడంతో వంటగది కూడా పూర్తిగా నిరుపయోగంగా మారిపోయిందని తెలిపారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు చెట్ల కింద, వర్షంలో నానా అవస్థలు పడుతూ భోజనాలు చేయాల్సి వస్తోందన్నారు. గత మూడేళ్లుగా ఈ పాఠశాల సమస్యలపై విద్యాశాఖ అధికారులతో పాటు ఎమ్మెల్యేకు కూడా గ్రామస్థులు, ఉపాధ్యాయులు అనేక వినతి పత్రాలు అందజేసినప్పటికీ, సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



- శిథిలావస్థకు చేరిన నియోజకవర్గ పాఠశాలలు

కేవలం పరిగి పట్టణంలోని పాఠశాల మాత్రమే కాకుండా, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అనేక పల్లెల్లోని ప్రభుత్వ బడులలో తీవ్ర సమస్యలు తాండవిస్తున్నాయని విమర్శించారు. ?చాలా పాఠశాలలకు సురక్షితమైన ప్రహరీ గోడలు లేకపోవడంతో ఆకతాయిల వేధింపులు పెరిగిపోతున్నాయి. ?విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సరిపడా శౌచాలయాలు అందుబాటులో లేవు. ?మధ్యాహ్న భోజనం వండేందుకు సరైన వంట గదులు, కూర్చుని తినేందుకు భోజన శాలలు లేవు. ?అనేక బడుల భవనాలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి.

- ముఖ్యమంత్రికి విన్నవించి నిధులు తీసుకురావాలి

ప్రజోపయోగ బడికి ఏ విధంగానైతే రూ. 10 కోట్ల నిధులు తెచ్చారో, అదే విధంగా నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరిన అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాల పునర్నిర్మాణానికి, ప్రహరీ గోడల నిర్మాణానికి, శౌచాలయాలు, భోజన శాలల నిర్మాణానికి కూడా నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రిని అడిగి ఒప్పించాలని శ్రావణ్ కుమార్ రెడ్డి సూచించారు. ముందుగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన కనీస అవసరాలను తీర్చి, సమస్యలు లేని విద్యాలయాలుగా తీర్చిదిద్దిన తర్వాతే ఆర్భాటాలు, ప్రచారాలు చేసుకోవాలని ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

కోనాయిపల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.



దౌల్తాబాద్ అక్టోబర్ 13 దౌల్తాబాద్ మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. బతుకమ్మ పండుగలో భాగంగా నాలుగో రోజు వేడుకలను మహిళలు, ఆడపడుచులు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలతో పరిసరాలు సందడిగా మారాయి.

అన్నపూర్ణాదేవి గా అమ్మవారి దర్శనం



తుర్కపల్లి, అక్టోబర్ 13తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో శ్రీ దుర్గా భవాని సేవా సమితి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితుడు రాళ్ల బండి లంకేశ్వరాచార్యులు, గ్రామ ఉపసర్పంచ్ రాగుల లత మల్లేష్, 19 మంది భవానీలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

రామగుండం సిమ్స్ హాస్పిటల్ కంటి శుక్లం,కండ పెరగడం ఆపరేషన్లు

రామగుండం (ప్రతినిధి), అక్టోబర్ 13 :-
రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని నేత్ర వైద్య విభాగంలో కంటి శుక్లం (క్యాటరాక్ట్) మరియు కంటి కండ పెరగడం (పైటరీజిమ్) ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయి.గత వారంలో కంటి శుక్లం పగిలి కంటిలో ఒత్తిడి పెరిగిన పేషెంట్ కోల లక్ష్మి 8 ఇంక్లైన్ కాలనీ నుండి ఓపీకి రావడం జరిగింది. దీనిని లెన్స్ ఇన్ట్రూస్డ్ గ్లాకోమా కేసుగా పరిగణిస్తారు.ఇది శుక్లం బాగా ముదిరి పగిలిపోవడం వల్ల వచ్చే ప్రమాదకరమైన సమస్య.ఇటువంటి సంక్లిష్టమైన కేసును సరోజినీ దేవి కంటి ఆసుపత్రి వంటి పెద్ద ఆసుపత్రికి రెఫర్ చేయకుండాఇక్కడే సిమ్స్ రామగుండంలో డా.సుదీప,డా.గోపీకృష్ణ వైద్య బృందం అక్టోబర్ 9వ తేదీన విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వాహించి డిశ్చార్జ్ చేసాము.ఇటువంటి సంక్లిష్టమైన మరియు క్లిష్టతరమైన కూడా ఇక్కడ చేయడం జరుగుతోంది.ఈ అక్టోబర్ 15వ తేదీన కంటి పరీక్షల స్క్రీనింగ్ సిమ్స్ రామగుండం ప్రభుత్వం హాస్పిటల్ లో నిర్వహించబడుతుంది.కావున ఈ సదుపాయాలు పెద్దపల్లి జిల్లా వాసులు సద్వినియోగం చేస్కోవల్సిందిగా సిమ్స్ రామగుండం హాస్పిటల్ నేత్ర విభాగం ఇంచార్జ్ డాక్టర్ గోపికృష్ణ తెలిపారు.

వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- **నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలి**
- **అదనపు కార్మికులను నియమించి పనులు త్వరగా పూర్తి చేయాలి**
- **కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**





వరంగల్, అక్టోబర్ 13
వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న నూతన బస్ స్టేషన్ పనులను మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్‌పర్సన్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా బస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన మ్యాపులు, అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణాలు, పెండింగ్ పనుల వివరాలను నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.



బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా పనుల్లో వేగం పెంచాలని గుండు సుధారాణి సూచించారు. నిర్మాణ పనుల నిర్వహణలో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ బస్ స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అదనంగా కార్మికులను ఏర్పాటు చేయాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ముఖ్యంగా భవన స్తంభాలు (కాలమ్స్), పైకప్పు స్లాబులు, మట్టిని నిలువరించే రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను ఏకకాలంలో చేపట్టి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్మాణ వేగాన్ని పెంచాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుడా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భీమ్‌రావు, డిప్యూటీ ఇంజినీర్ జలాలుద్దీన్, ఇతర అధికారులు, సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

దిల్లీ వదిలి వెళ్లొద్దు - టీ కాంగ్రెస్ నేతలకు రేవంత్ రెడ్డి ఆదేశాలు




హైదరాబాద్ దేశంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ రాజకీయంగా పెను దుమారం రేపుతున్నవేళ, దిల్లీ ఆందోళనల్లో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిరసనల తర్వాత దిల్లీలోనే ఉండాలని ఏఐసీసీ, సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ ఆదేశాలతో రాష్ట్ర నాయకత్వం అక్కడే ఉంది. దీంతో ఈ ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేసే దిశగా ఇండియా కూటమి అడుగులు వేస్తోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్ గౌడ్?తో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పెద్ద సంఖ్యలో దిల్లీకి తరలివెళ్లారు. ఆందోళనలు మరికొన్ని రోజులు జరిగే అవకాశం ఉన్న కారణంగా వెళ్లిన వారంతా అక్కడే ఉండాలని సీఎం, పీసీసీ చీఫ్ ఆదేశించారు. మరోవైపు సోమవారం నిర్వహించిన ఇండియా కూటమి ర్యాలీలో లాఠీఛార్జ్, తొక్కిసలాట చోటు చేసుకుంది. పలువురు తెలంగాణ రాష్ట్ర నేతలు కిందపడటంతో స్వల్ప గాయాలయ్యాయి.దిల్లీలో 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' ర్యాలీలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు తరలివెళ్లారు. ర్యాలీకి ముందు తెలంగాణ భవన్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో శ్రేణులకు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మరో స్వాతంత్ర్య పోరాటం స్థాయిలో ఉద్యమించాలని సూచించారు. అనంతరం ఇండీకూటమి నేతృత్వంలో ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులు, ఎంపీలు, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.కట్టుదిట్టమైన 5 అంచెల భద్రత ఉన్నప్పటికీ ఇండియా కూటమి ఆధ్వర్యంలో కొనసాగిన నిరసన ప్రదర్శన రెండు పోలీసు బార్ఖండ్లను దాటుకుని ముందుకు వెళ్లింది. దీంతో అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న పోలీసులు ఒక్కసారిగా తమ లాఠీలకు పని చెప్పారు. దీంతో ఆందోళన చేస్తున్న ఇండియా కూటమి నాయకులు కార్యకర్తలు ఎక్కడికి అక్కడ పరుగులు తీయడం మొదలుపెట్టారు. దీంతో పలువురు కాంగ్రెస్ నాయకులు కింద పడడంతో వారిని తొక్కుకుంటూ వెళ్లారు. ఊపిరి ఆడని పరిస్థితుల్లో కొంతమందిని హుటాహుటిన ఆసుపత్రులకు తరలించారు. రాష్ట్రానికి చెందిన రహదారులు, భవనాల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డి, మరో ఇద్దరు నాయకులు తోపులాటలో కింద పడ్డారు. వెంటనే అప్రమత్తం అయిన ఎన్ఎస్‌యూఐ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, కిందపడ్డ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను పక్కకు తీసుకొచ్చారు.తాము మళ్లీ చెప్పేంత వరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎవరు కూడా హైదరాబాద్‌కు వెళ్లొద్దని సూచించారు.

రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారు



హైదరాబాద్, అక్టోబర్ 13:
తెలంగాణలో రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను పంటలు వేసుకోవద్దని అంటున్నారని మండిపడ్డారు. రైతులకు కరెంటు, సాగు నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. తాగు నీరు ఇచ్చే పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మెట్రో టెండర్లను రద్దు చేసిందన్నారు. కొత్తగా బుల్లెట్ ట్రైన్లు తీసుకువస్తామని అంటున్నారని.. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ ఖరారు కాలేదని కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ చెప్పారని తెలిపారు.అలైన్‌మెంట్ ఖరారు కాకుండా భూ సేకరణ చేస్తే చట్టవిరుద్ధమని కేంద్ర మంత్రి చెప్పారని సబిత తెలిపారు. ఏ ఉద్దేశంతో బహదూర్‌గూడ భూములను తీసుకున్నారని ప్రశ్నించారు. రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. కొండగల్ నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నలుమూలలా వేల ఎకరాల భూములు తీసుకుంటున్నారని మాజీ మంత్రి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి భూదాహం ఎందుకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కొత్వాల్ గూడ నుంచి కొడంగల్‌కు కొత్త రోడ్డు ఎందుకు వేస్తున్నారని నిలదీశారు. భూములు అమ్మి పాలన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారని విమర్శించారు.

డీఎస్సీ-2008 నియామకాలపై తెలంగాణ హైకోర్టు తీర్పు



హైదరాబాద్, అక్టోబర్ 13: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ 2008 ఉద్యోగాల నియామకాలపై తెలంగాణ హైకోర్టు తీర్పును వెలువరించింది. జీవో నంబర్ 28ను ప్రభుత్వం సవరించిన విధానాన్ని తప్పుబడుతూ హైకోర్టులో డీఎస్సీ అభ్యర్థులు, బీఈడీ అభ్యర్థులు మూడు పిటిషన్‌లను దాఖలు చేశారు. వీటిపై సుదీర్ఘంగా విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. ఈ మూడు పిటిషన్లను డిస్మిస్ చేస్తూ తీర్పు ఇచ్చింది.2008 డిసెంబర్ నాటి అసలు నోటిఫికేషన్ ప్రకారమే ణూజ-2008 ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని పలువురు ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు. మరోవైపు నోటిఫికేషన్ విడుదలైన తరువాత జీవో నంబర్ 28ను జారీ చేసి రూల్ 7కు ప్రొవిజన్ జోడించడం సరైంది కాదని బీఈడీ అభ్యర్థులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే తెలంగాణ, ఏపీ విడిపోయిన తర్వాత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నియామకాలను కొనసాగించాయని, ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్‌లు కూడా ఇచ్చాయని.. ఈ పరిస్థితుల్లో జీవో నంబర్ 28ను సవరించడం అంశంపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ.. మూడు రిట్ పిటిషన్లను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెల్లడించింది.

సైబర్ నేరగాళ్ల కొత్త ప్లాన్ - 'నో' అని రిప్లై ఇచ్చినా మీ బ్యాంకు ఖాతా ఖాళీ



హైదరాబాద్ : మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నారు. రోజుకో కొత్త రీతిలో మోసాలకు పాల్పడుతున్నారు. ఓటీపీలు లేకుండా, లింకులను క్లిక్ చేయకుండానే ఖాతాలోని నగదును కాజేస్తున్నారు. నిరంతరం సైబర్ నేరగాళ్లపై నిఘా ఉంచినా, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నా నేరగాళ్లు రోజుకో కొత్త మార్గంలో ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు. విదేశీ నంబర్ల నుంచి వాట్సప్‌నకు మెసేజ్‌లు పంపి, బ్యాంకు ఖాతాలను ఖాళీచేస్తున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. బాధితులు ఓటీపీలు షేర్? చేసినా, లింక్‌లను క్లిక్ చేసినా, సైబర్ నేరగాళ్ల నుంచి వాట్సాప్? ద్వారా వచ్చిన మెసేజ్‌లకు కేవలం నో (చీశీ) అని సమాధానం ఇచ్చినా నష్టపోయే ప్రమాదం ఉందని అప్రమత్తం చేశారు.ఎలా మోసాలు చేస్తున్నారంటేగురుతెలియని, అంతర్జాతీయ ఫోన్? నంబర్ల నుంచి బాధితుల వాట్సప్? నంబరుకు సందేశాలు పంపుతారు. మీ బ్యాంకు ఖాతా నుంచి కొంత సొమ్ము డెబిట్ అయిందని, నేరగాళ్లు నకిలీ మెసేజ్?లు పంపుతారు. వీటిని చూసి బాధితులు ఆందోళన చెందుతారు. ఈ పరిస్థితులను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటారు. 'ఈ లావాదేవీని మీరు చేయకుంటే నో అని రిప్లై ఇవ్వండి' అని ఇంకో మెసేజ్ పెడతారు. నగదు కోల్పోయామనే బాధలో ఉన్న వ్యక్తులు, పూర్తి సమాచారం తెలుసుకోకుండా వెంటనే 'నో' అని రిప్లై ఇస్తున్నారు. దీంతో వెంటనే వారి ఖాతాలోని సొమ్మంతా క్షణాల్లో మాయమవుతోంది.'నో' అని పంపగానే లింక్‌యాక్టివేట్ఈ తరహా ఆన్‌లైన్ మోసాలను సాంకేతిక భాషలో 'ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్‌అటాక్' అంటారని సజ్జనార్? పేర్కొన్నారు. రెండోసారి పంపించే మెసేజ్‌లో పైకి కనిపించని (హిడెన్) లింక్స్ ఉంటాయని, వాటికి మాల్‌వేం స్క్రిప్ట్‌లు ఉంటాయన్నారు. మనం వాటికి సమాధానంగా 'నో' అని పంపిస్తే అవి యాక్టివేట్ అవుతాయని వివరించారు. ఆపై బాధితుల ఫోన్?ను నేరగాళ్లు సులువుగా హ్యాక్? చేస్తారని వెల్లడించారు. ఆపై బ్యాంకు ఖాతాలోని సొమ్మును సులువుగా కాజేస్తారని పేర్కొన్నారు."తెలియని నంబర్ల నుంచి బ్యాంకు ఖాతా సొమ్ము డెబిట్ అయ్యిందంటూ సందేశం పంపుతారు. ఒక వేళ మీరు కాకపోతే 'నో' అని రిప్లై ఇవ్వమంటారు. కంగారులో 'నో' అని రిప్లై ఇస్తే ఫోన్ హ్యాక్ చేస్తారు. ఆపై బ్యాంకు ఖాతాలోని సొమ్మును ఖాళీ చేస్తారు. ఇలాంటి సందేశాలకు రిప్లై ఇవ్వొద్దు. ఆ నంబర్లను బ్లాక్ చేయాలి" - వీసీ సజ్జనర్, హైదరాబాద్ సీపీ'ఎస్, నో' సందేశాలు పంపితో బ్లాక్ చేయండిఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తెలియని ఫోన్ నంబర్ల నుంచి బ్యాంకులకు సంబంధించిన లావాదేవీల పేరిట సందేశాలు వస్తే అవి సైబర్ నేరగాళ్లకు సంబంధించినవి కావొచ్చని సీపీ అన్నారు. వీటికి స్పందించకపోవడమే మేలని సూచించారు. 'ఎస్, నో' వంటి పదాలను పంపే సంబంధిత నంబర్లను బ్లాక్ చేయాలని చెప్పారు. అనుమానం ఉంటే అధికారిక కస్టమర్ కేర్ నంబరుకు ఫోన్ చేసి పూర్తి వివరాలను నిర్ధారించుకోవాలన్నారు. మోసపోయినట్టు గుర్తిస్తే 1930 నంబరుకు కాల్? చేయాలని లేదా ఎఎఎవతీఎతీఅఎవ.స్త్రశీఅ.అఅ లో గంట వ్యవధిలోపు ఫిర్యాదు చేయాలని వివరించారు.

మరో రెండు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు



హైదరాబాద్:తెలంగాణలో ఈనెల 15 నుంచి 18 తేదీల మధ్యలో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడనున్నట్లు వెల్లడించింది. దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. కోస్తాంధ్ర, రాయలసీమలో కూడా వర్షాలు కురిసే అవకాశమున్నట్లు స్పష్టం చేసింది.అత్యంత పొదుపుగా వాడుకోండిఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర పరిస్థితులు నెలకొన్నందున జల, ఇంధన వనరులను అత్యంత పొదుపుగా వాడుకోవాలని రైతులకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎల్?నినో నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీఎస్ సంజయ్ జాజు రైతులు, కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతోమంచి నీటి ఎద్దడి, ఆహార ధాన్యాలు, పశువులకు దాణా కొరత ఎదుర్కోవడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. యాసంగిలో వరి, పత్తి పంటలకు దూరంగా ఉండాలని ఆరుతడి, తక్కువ సమయంలో పండే పంటలు పండించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను కోరారు.20 శాతం లోటు వర్షపాతంగత వర్షాకాలంతో పోల్చితే ఈసారి సుమారు 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని సీఎస్ సంజయ్ జాజు వెల్లడించారు. కృష్ణా బేసిన్?లో 270 టీఎంసీల్లో కేవలం 80 టీఎంసీలు గోదావరి బేసిన్‌లో 150 టీఎంసీల్లో 100 టీఎంసీలే వచ్చాయన్నారు. వ్యవసాయానికి నీరిచ్చే పరిస్థితి లేదని రానున్న 10 నెలలు తాగునీటి సరఫరాకే ప్రాధాన్యమిస్తామన్నారు.విద్యుత్ కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ దేశంలో ఎక్కడా అందుబాటులో లేదని రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక సీఎస్ నవీన్ మిత్తల్ పేర్కొన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం 25 శాతం విద్యుత్ ఉత్పత్తి మాత్రమే జరుగుతోందన్నారు. మరోవైపు రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం పెరుగుతోందన్నారు.

తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్.. డబుల్ డెక్కర్ కారిడార్‌కు ఆమోదం



ఢిల్లీ, అక్టోబరు 13 :
కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి (మంగళవారం) ఢిల్లీలో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తెలంగాణలో కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులపై మాట్లాడారు. ఎల్బీనగర్ - హయత్ నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు కేంద్రమంత్రి ఆమోదం తెలిపారు. కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన ప్రతిపాదనకు కేంద్రమంత్రి ఆమోదం తెలిపారు.ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతో చీన 167ఎపై తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు అనుసంధానం జరిగితే, రవాణా వ్యవస్థ, పర్యాటకం మెరుగుపడనుందని కోమటిరెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ - శ్రీశైలం చీన 765పై ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడంపై సూతన డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులకు కేంద్రమంత్రి ఆదేశించారు. పర్వతమాల పథకం ద్వారా తెలంగాణకు 5 రోప్‌వేలకు నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు.హైదరాబాద్ - అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవేపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. సేతు బంధన్ పథకం ద్వారా 3 ఆర్ఓబీలకు నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. తెలంగాణలో 34 పనులకు సీఆర్ఐఎఫ్ నిధులను మంజూరు చేయాలని కోమటిరెడ్డి కోరగా కేంద్ర అధికారులను నితిన్ గడ్కరీ ఆదేశించారు. పుల్లూరు - అలంపూర్ - జట్రపోలు - పెంట్లవెల్లి - కొల్లాపూర్ - లింగాల - అచ్చంపేట - డిండి - దేవరకొండ - మల్లేపల్లి - నల్గొండ రాష్ట్ర హైవేలను జాతీయ హైవేలుగా మార్చాలని కోమటిరెడ్డి కోరడంతో సానుకూలంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు.

పత్తి ధర పైపైకి..కేసముద్రంలో క్వింటాకు గరిష్ఠంగా రూ.9,111



కేసముద్రం(మహబూబాబాద్):
పత్తి సీజన్ ఆరంభంలోనే ధరలు ఎగబాకుతున్నాయి. కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో సోమవారం పత్తి గరిష్ఠంగా క్వింటాకు రూ.9111 ధర నమోదు కావ డం విశేషం. ఈ మార్కెట్‌కు 30 మంది రైతులు 75 బస్తాల్లో పత్తి తీసుకురాగా ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్(ఈ-నామ్) విధానంలోని 'ఈ-వేలం'లో పత్తి క్వింటాకు గరిష్ఠంగా రూ.9111, కనిష్ఠంగా రూ.5611, సగటున రూ.9011 ధరల చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. మార్కెట్‌కు గత వారం రోజులుగా పత్తి రాబడు లు స్వల్పంగా పెరుగుతున్నాయి.ఈనెల ఆరంభం నుంచి నిన్నటి వరకు పత్తి సగటు ధర రూ.8200 నుంచి రూ.8700 మధ్యనే ఉండ గా.. తాజాగా రూ.9011 నమోదు కావడం గమనార్హం. గతేడాది ఇదే సమయంలో పత్తి రూ.7400 నుంచి రూ.7600 మధ్యనే ఉండగా ఆ సమయంలో భారత పత్తి సంస్థ(సీసీఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధర(ఎంఎస్పీ) రూ.8110తో రైతుల పత్తిని కొనుగోలు చేశారు.ఉండడంతో సీసీఐ కొనుగోళ్లు ఈసారి ఉండే అవకాశం కనిపించడంలేదు.

రైతు డిస్కమ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం జీవో 17 జారీ



హైదరాబాద్ :తెలంగాణలో రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కమ్' ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 17పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను దూరం చేసే కుట్ర అని ఆయన ఆరోపించారు. ఈ జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్, ఇతర రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు, రైతుల అభ్యంతరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని హరీశ్ విమర్శించారు. "రైతు డిస్కమ్ ఏర్పాటు జీవో జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, దుర్మార్గ వైఖరికి నిదర్శనం. ఉచిత విద్యుత్ సరఫరాకు పాతరేసి, అన్నదాత మెడకు ఉరేసేందుకేనా ఈ కుట్ర?" అని హరీశ్ రావు ప్రభుత్వాన్ని నిలదీశారు.ఈ జీవో ప్రకారం 30,60,861 వ్యవసాయ కనెక్షన్లు, 512 ఎత్తిపోతల పథకాలతో పాటు ఎవీజెూదీ, మిషన్ భగీరథ కనెక్షన్లు కలిపి మొత్తం 30,62,853 కనెక్షన్లను కొత్త డిస్కమ్‌కు బదిలీ చేస్తున్నారని హరీశ్ రావు తెలిపారు. ఇంత పెద్ద వ్యవస్థను కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు.కొత్త డిస్కమ్‌కు కేవలం 25 శాతం థర్మల్ విద్యుత్‌ను కేటాయించి, 58 శాతం సౌర, మిగిలింది జల విద్యుత్‌పై ఆధారపడటం అవివేకమన్నారు. సౌర విద్యుత్ పగలు మాత్రమే అందుబాటులో ఉంటుందని, జల విద్యుత్ ఏడాదిలో మూడు, నాలుగు నెలలే లభిస్తుందని గుర్తుచేశారు. ఈ పరిస్థితుల్లో రైతులకు 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ ఎలా సాధ్యమవుతుందని సందేహం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడే సంస్థపై అప్పులు, బకాయిల భారం మోపడంపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం కొత్త సంస్థలను ఏర్పాటు చేస్తే రైతుల కరెంట్ కష్టాలు తీరవని, వెంటనే జీవో 17ను వెనక్కి తీసుకుని, ఉచిత విద్యుత్ కొనసాగింపుపై రాతపూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జనరల్ న్యూస్

ఉప్పల్ స్టేడియంలో కాటేరమ్మ కొడుకు రికార్డులు ఇవే.. విండీస్‌కు దబిడ దిబిడే.



ఆదివారం జరిగిన మూడో టీ20లో వెస్టిండీస్‌పై భారత్ 14 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది. ఇప్పుడు సిరీస్ తదుపరి మ్యాచ్ కోసం హైదరాబాద్‌కు చేరుకుంది. భారత క్రికెట్‌లోని పలువురు స్టార్ ఆటగాళ్లకు ఇది ఐపీఎల్ వేదిక కాగా, అభిషేక్ శర్మకు మాత్రం సొంత మైదానంలాంటి ప్రాంతం.భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. భారత్-వెస్టిండీస్ 2026 టీ20 సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో అతను ఐదో స్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకు మూడు ఇన్నింగ్స్‌ల్లో 110 పరుగులు చేశాడు. ఇండోర్‌లో జరిగిన గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ సాధించి మంచి ఊపులో ఉన్నాడు.ఇకఉప్పల్ స్టేడియంలో అభిషేక్ శర్మకు అద్భుతమైన రికార్డు ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఈ వేదికపై 26 ఇన్నింగ్స్‌లు ఆడిన అతను 821 పరుగులు సాధించాడు. అతని బ్యాటింగ్ సగటు 35.70గా ఉండగా, స్ట్రైక్ రేట్ 208.91గా ఉంది. ఈ మైదానంలో స్రూాలో అభిషేక్ శర్మ రెండు సెంచరీలు, ఐదు హాఫ్ సెంచరీలు సాధించాడు. దీంతో వెస్టిండీస్‌తో జరిగే నాలుగో టీ20లో సొంత ప్రేక్షకుల ముందు అతని బ్యాటింగ్ ఎలా ఉంటుందన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. టీమిండియా హైదరాబాద్‌కు చేరుకోవడంతో అభిమానుల దృష్టి అభిషేక్ శర్మపైనే ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు హోమ్ గ్రౌండ్ అయిన ఉప్పల్‌లో అతని రికార్డు కూడా ఆకట్టుకునేలా ఉంది. ఈ నేపథ్యంలో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో అభిషేక్ శర్మ గణాంకాలు ఎలా ఉన్నాయో చూద్దాం.హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో అభిషేక్ శర్మ మొత్తం 32 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. భారత్‌తో పాటు సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ జట్లకు ప్రాతినిధ్యం వహిస్తూ ఈ మైదానంలో బరిలోకి దిగాడు. 32 ఇన్నింగ్స్‌ల్లో అభిషేక్ శర్మ 975 పరుగులు చేశాడు. అతని బ్యాటింగ్ సగటు 34.82గా ఉంది. స్ట్రైక్ రేట్ ఏకంగా 211గా నమోదైంది. ఈ వేదికపై అతని ఖాతాలో రెండు సెంచరీలు, ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.హైదరాబాద్‌లోని ఈ మైదానంలో అత్యధిక టీ20 పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో అభిషేక్ శర్మ మూడో స్థానంలో ఉన్నాడు. అతని కంటే ముందు డేవిడ్ వార్నర్, శిఖర్ ధావన్ ఉన్నారు.ల్లో ఈ వేదికపై అభిషేక్ శర్మ ఒక ఇన్నింగ్స్‌లో కేవలం 4 పరుగులు మాత్రమే చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 100.00గా ఉంది.ఉప్పల్ స్టేడియంలో అభిషేక్ శర్మకు అద్భుతమైన రికార్డు ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఈ వేదికపై 26 ఇన్నింగ్స్‌లు ఆడిన అతను 821 పరుగులు సాధించాడు. అతని బ్యాటింగ్ సగటు 35.70గా ఉండగా, స్ట్రైక్ రేట్ 208.91గా ఉంది. ఈ మైదానంలో స్రూాలో అభిషేక్ శర్మ రెండు సెంచరీలు, ఐదు హాఫ్ సెంచరీలు

అలర్ట్.. తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసా..



ఎప్పటికప్పుడు.. బంగారం, వెండి ధరల్లో ఊహించని చోటుచేసుకుంటున్నాయి.. వాస్తవానికి బులియన్ మార్కెట్లో ఒక్కోసారి బంగారం ధర పెరిగితే.. మరికొన్నిసార్లు తగ్గుతూ వస్తుంటాయి.. దీనికి ప్రధాన కారణం అంతర్జాతీయ పరిస్థితులు.. అమెరికా-ఇరాన్ యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మార్కెట్ ధరలపై ప్రభావం చూపుతున్నాయని.. మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా గురువారం అక్టోబర్ 8 ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ10 మేర తగ్గి.. రూ.1,49,560 గా ఉంది.22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర 10 తగ్గి.. రూ.1,37,090 గా ఉంది.వెండి కిలో ధరపై రూ.100 మేర తగ్గి.. రూ.2,34,900 లుగా కొనసాగుతోంది.అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.ప్రధాన నగరాల్లో ధరలు..హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,49,560, 22 క్యారెట్ల ధర రూ.1,37,090 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,49,560 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,37,090 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,49,690, 22 క్యారెట్ల ధర రూ.1,37,240 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 గా కొనసాగుతోంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,49,560, 22 క్యారెట్ల ధర రూ.1,37,090 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,49,580, 22 క్యారెట్ల ధర రూ.1,37,110 ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రా ధర రూ.1,49,560, 22 క్యారెట్ల ధర రూ.1,37,090 ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.



నా కెరీర్‌లో అత్యంత చీకటి రోజులవే..': రోహిత్ శర్మ

భారత క్రికెట్ చరిత్రలో అగ్రశ్రేణి బ్యాటర్లలో ఒకడిగా పేరుగాంచిన సంగతి తెలిసిందే. అద్భుతమైన బ్యాటింగ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తన కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలను చూశాడు. అయితే అతడి కెరీర్‌లో ఒక దశ మాత్రం తీవ్ర ఇబ్బందులతో నిండిపోయింది. తాజాగా ఆ కఠిన సమయాన్ని రోహిత్ గుర్తుచేసుకుంటూ కీలక విషయాలను వెల్లడించాడు.కెరీర్‌లో అత్యంత కష్టమైన సమయం ఏదంటే..?విధ్వంసకర బ్యాటింగ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో ఘనతలు సాధించిన రోహిత్ శర్మ.. టీమిండియా ఓపెనర్‌గా ఎన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడాడు. అయితే అతడి కెరీర్ విజయాలతో మాత్రమే సాగలేదు. ఎన్నో క్లిష్ట పరిస్థితులను కూడా ఎదుర్కొన్నాడు. అలాంటి ఓ దశ తనను మానసికంగా తీవ్రంగా దెబ్బతీసిందని హిట్‌మ్యాన్ తాజాగా గుర్తుచేసుకున్నాడు.2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఓటమి..మాజీ భారత కెప్టెన్ రోహిత్ శర్మ తన షో 'ఫ్యామిలీ ఫుల్ హౌస్'లో మాట్లాడుతూ.. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ఎదురైన ఓటమి తన కెరీర్‌లోనే అతిపెద్ద షాక్ అని చెప్పాడు. "అది నా కెరీర్‌లో అత్యంత కఠినమైన దశ. 2007 నుంచి ఇప్పటివరకు అలాంటి సమయాన్ని నేను ఎప్పుడూ చూడలేదు. మేము అంత అద్భుతంగా ఆడుతున్న సమయంలో ఓటమి వస్తుందని అసలు ఊహించలేదు. కానీ క్రీడల్లో ఇలాంటివి జరుగుతుంటాయి. అంతా సవ్యంగా సాగుతోందని అనిపించే సమయంలోనే ఒక్కసారిగా పరిస్థితులు పూర్తిగా మారిపోతాయి. మనల్ని కిందకు పడేసే సంఘటనలు ఎదురవుతాయి. క్రీడలు మనకు ఇదే విషయాన్ని నేర్పిస్తుంది" అని రోహిత్ చెప్పాడు2024 టీ20 ప్రపంచకప్ విజయంపై రోహిత్ ఏమన్నాడంటే..?2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో భారత్ సాధించిన అద్భుత విజయాన్ని గుర్తుచేసుకున్న రోహిత్ శర్మ.. 2023 వన్డే ప్రపంచకప్ ఓటమి తమలో గెలవాలనే ఆకలిని మరింత పెంచిందని చెప్పాడు. "2024 టీ20 ప్రపంచకప్‌లో ఆ స్థాయిలో గెలవాలనే తపన, తమ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో నిరూపించుకోలేకపోవడంతో జట్టులో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోలేకపోయారు. ఇంతకీ ఆ ముగ్గురు ఆటగాళ్లు ఎవరో తెలుసుకుందాం.మనీష్ పాండే..2009లో ఐపీఎల్‌లో సెంచరీ చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచిన మనీష్ పాండే .. కెరీర్ ఆరంభంలోనే తన బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. 2016లో సిడ్నీలో ఆస్ట్రేలియాతో గిన వన్డేలో అజేయంగా 104 పరుగులు చేసి భారత్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. ఆ ఇన్నింగ్స్‌తో తన ప్రతిభను మరోసారి చాటుకున్నాడు. అయితే నిలకడ లేకపోవడం, స్ట్రైక్ రేట్ వంటి అంశాలు అతడి కెరీర్‌పై ప్రభావం చూపాయి. దీంతో జట్టులో తన స్థానాన్ని శాశ్వతం సుకోలేకపోయాడు. తరచూ జట్టులోకి రావడం, బయటకు వెళ్లడం జరుగుతూ వచ్చింది.బెంగాల్‌కు చెందిన బ్యాటర్ మనోజ్ తివారీ (మీఅశీయ అతడిపై ఉన్న అంచనాలకు తగ్గట్టుగా సుదీర్ఘ కెరీర్‌ను కొనసాగించలేకపోయాడు.సౌరభ్ తివారీ..ఈ జాబితాలో చివరి పేరు జార్ఖండ్‌కు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ సౌరభ్ తివారీ (ఖ్రుబఖ్ఖిఎష్ట ఎఅఖ్ఖుతీఎ). పొడవాటి జుట్టు, బలమైన శరీరాకృతి, భారీ సిక్సర్లు కొట్టే సామర్థ్యంతో అతడిని 'ఎంఎస్ ధోనీ క్లోన్', 'జూనియర్ ధోనీ' అని పిలిచేవారు. 2008లో విరాట్ కోహ్లీ నాయకత్వంలోని భారత అండర్-19 జట్టులో సౌరభ్ తివారీ భాగంగా ఉన్నాడు. అఅఖ్ఖుతీఎ)ను ఒకప్పుడు కెవిన్ పీటర్సన్ వంటి స్టార్ ఆటగాళ్లతో పోల్చేవారు. దేశవాళీ క్రికెట్‌లో తన జట్టు తరఫున ఎన్నో అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. దీంతో అతడిని విరాట్ కోహ్లీ కంటే కూడా ప్రమాదకరమైన బ్యాటర్‌గా కొందరు భావించేవారు. అయితే గాయాలు, జట్టులో చోటు కోసం తీవ్ర పోటీ కారణంగా మనోజ్ తివారీ అంతర్జాతీయ క్రికెట్‌లో ఆశించిన స్థాయికి చేరుకోలేకపోయాడు.

కోహ్లీ కంటే ఖతర్నాక్ ప్లేయర్స్.. కట్‌చేస్తే.. బ్యాడ్‌లక్‌తో టీమిండియాకు దూరమైన ముగ్గురు..!



కుడిచేతి వాటం బ్యాటర్ విరాట్ కోహ్లీ (ఎఅతీఖ్ ఖశీష్ఠశ్రీఅ) భారత క్రికెట్ చరిత్రలో గొప్ప ఆటగాళ్లలో ఒకడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో పాటు నిలకడైన ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అందుకే ఎంతో మంది యువ క్రికెటర్లకు విరాట్ కోహ్లీలా ఉన్నత స్థాయికి చేరుకోవాలనే కల ఉంటుంది. అయితే ఒకప్పుడు ముగ్గురు భారత ఆటగాళ్లను విరాట్ కోహ్లీ కంటే కూడా ఎక్కువ ప్రతిభావంతులుగా భావించేవారు. కానీ అంతర్జాతీయ క్రికెట్‌లో

ఇంటర్నెట్ మార్కెట్‌లో గుత్తాధిపత్యం.. శాటిలైట్ సేవలతో ధరలు దిగొస్తాయా?




హైదరాబాద్ శివారులోని ఓ చిన్న పట్టణంలో ఆఫీస్ బ్రాడ్‌బ్యాండ్ తరచూ మొరాయిస్తుండటంతో, డెడ్‌లైన్ ఒత్తిడిలో మొబైల్ హాట్‌స్పాట్, పొరుగింటి వైఫైపై ఆధారపడాల్సిన పరిస్థితి ఒక వినియోగదారుడికి ఎదురైంది. ప్రతినెలా బిల్లు కట్టి ఫిర్యాదు చేయడం, సమస్య పరిష్కారం కోసం ఎదురుచూడటం అక్కడి వినియోగదారులకు పరిపాటిగా మారింది. దేశవ్యాప్తంగా బ్రాడ్‌బ్యాండ్ విస్తరణ రికార్డు స్థాయిలో సాగుతున్న వేళ, క్షేత్రస్థాయిలో నాణ్యత మాత్రం ఇలాంటి సమస్యల నడుమ కొట్టుమిట్టాడుతోంది.ఆగస్టు 2026 అధికారిక నివేదిక ప్రకారం, దేశంలో మొత్తం బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ల సంఖ్య 1.1 బిలియన్లకు (1,101.21 మిలియన్లు) చేరింది. అయితే ఈ మార్కెట్లో దాదాపు 84 శాతం వాటా రెండు ప్రధాన సంస్థల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉంది. జియో 538.03 మిలియన్ల (48.86%) కనెక్షన్లతో మొదటి స్థానంలో నిలవగా, ఎయిర్‌టెల్ 386.39 మిలియన్ల (35.09%) కనెక్షన్లతో రెండో స్థానంలో ఉంది. మిగిలిన వాటాలో వీఐ 130.88 మిలియన్లు, బీఎస్ఎన్ఎల్ 27.82 మిలియన్లు, ఏసీటీ 2.48 మిలియన్ల కనెక్షన్లను కలిగి ఉన్నాయి.ఈ ఆధిపత్యం నడుమ శాటిలైట్ ఇంటర్నెట్ ప్రవేశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. స్టార్‌లింక్ జూన్ 2025లోనే జీఎంపీసీఎస్ లైసెన్స్, జూలై 2025లో ఇన్-స్పేస్ అనుమతులు సాధించినప్పటికీ, వాణిజ్య సేవలు ప్రారంభించడానికి అవసరమైన భద్రతా అనుమతులు, స్పెక్ట్రమ్ కేటాయింపుల దశలోనే నిలిచిపోయింది. వన్‌వెబ్, జియో శాటిలైట్ విభాగాలు సైతం ఇదే అనుమతుల ప్రక్రియను ఎదుర్కొంటున్నాయి. నిబంధనల అమలు నిష్పాక్షికంగా ఉందని ప్రభుత్వం చెబుతుండగా, మార్కెట్ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఎలాన్ మస్క్ ఆరోపిస్తున్నారు. శాటిలైట్ నెట్‌వర్క్‌ల భద్రత అంశాలు క్షేత్రస్థాయిలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.అండమాన్ నికోబార్ దీవుల్లో డ్రగ్స్ వేటలో, మణిపూర్‌లో మిలిటెంట్ల వద్ద అనధికార స్టార్‌లింక్ టెర్మినల్స్ పట్టుబడ్డాయి. అంతర్జాతీయంగా అమెజాన్ అక్రమ గనుల తవ్వకాలు, మయన్మార్ స్కామ్ కేంద్రాలు, ఉక్రెయిన్‌లో రష్యా సైనిక బలగాల వద్ద కూడా ఈ పరికరాలు కనిపించాయి. సంస్థ నిబంధనలను ఉల్లంఘించిన వేలాది టెర్మినళ్లను నిలిపివేసినప్పటికీ, స్థానిక నిఘా వ్యవస్థల పర్యవేక్షణకు చిక్కకుండా పనిచేసే స్వభావం వీటికి ఉండటంతో నియంత్రణ పెద్ద సవాలుగా మారింది.దేశంలో ఫైబర్, 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ విస్తరించిన ప్రాంతాల్లో కొత్త శాటిలైట్ సంస్థల రాక వల్ల నెలవారీ ధరలు తగ్గే అవకాశం తక్కువగానే కనిపిస్తోంది. జియో, ఎయిర్‌టెల్ 300 ఎంబీపీఎస్ వేగంతో కూడిన ఫైబర్

బిగ్ బ్రేకింగ్.. కొత్త వడ్డీ రేట్లు ప్రకటించిన ఆర్బీఐ..



వడ్డీ రేట్లపై ఆర్బీఐ బిగ్ అనౌన్స్‌మెంట్ చేసింది. వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం రెపో రేటు 5.25 శాతంగా ఉండగా.. ఇప్పుడు 5.50 శాతానికి చేర్చింది. అక్టోబర్ 5వ తేదీ నుంచి 7వ తేదీన ఆర్బీఐ ద్రవ్య విధాన పరపతి సమావేశాలు నిర్వహించారు. ఈ మీటింగ్‌లో రెపో రేట్లపై చర్చించిన అనంతరం ఈ ప్రకటన జారీ చేశారు. వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచనుందని గత కొద్ది కాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. పలు ఏజెన్సీలు, బిజినెస్ అనలిస్టులు కూడా రెపో రేటు పెంచే అవకాశముందని అంచనాలు వేశారు. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతుండటం, ఆర్థిక వ్యవస్థపై ఎల్‌నినో ప్రభావం క్రమంలో ఆర్బీఐ వడ్డీ రేట్లను ఎలా ఉంచుతుందనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. దీంతో ఆర్బీఐ ప్రకటన కోసం ఎదురుచూశారు. ఇప్పుడు ఎట్టకేలకు ఆర్బీఐ నుంచి ప్రకటన వచ్చింది. ఊహించినదే జరిగింది..ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచనుందని గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు అందరూ అనుకున్నదే జరిగింది. వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచుతున్నట్లు ప్రకటించింది. ఆర్బీఐ ప్రకటనతో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. 400 పాయింట్లకు పైగా నష్టంతో సెన్సెక్స్ కొనసాగుతుండగా.. నిఫ్టీ 170 పాయింట్లకుపైగా నష్టంతో కొనసాగుతోంది. రూపాయి మారకపు విలువ 10 పైసలు క్షీణించింది. రెపో రేరటు పెంపుతో ఈఎంఐలు కదుతున్నవారిపై భారం పడనుంది. ఫ్లోటింగ్ వడ్డీ రేటు ప్రకారం లోన్లు తీసుకున్నవారికి ఈఎంఐలు పెరగనున్నాయి. అలాగే కొత్తగా లోన్లు తీసుకోవాలన్నా అధిక వడ్డీ రేట్లు పడతాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసినవారికి, కొత్త ఎఫ్‌డీ చేసేవారికి మాత్రం దీని వల్ల లాభం జరగనుంది. వడ్డీ రేట్లు పెరగడం వల్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ల వల్ల అధిక ఆదాయం లభిస్తుంది. కొంతమందికి నష్టం జరగనుండగా.. మరికొంతమందికి రెపో రేటు పెంపు వల్ల లాభం జరగనుందని చెప్పవచ్చు.మరింత పెరుగుతాయా..?

అయితే ఆర్బీఐ రెపో రేటును రానున్న రోజుల్లో మరింత పెంచే అవకాశముందని తెలుస్తోంది. విడతల వారీగా వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచనుందని సమాచారం. వచ్చే సమావేశంలో మరో 25 బేసిస్ పాయింట్లు పెంచే ఛాన్స్ ఉండగా.. విడతల వారీగా 125 బేసిస్ పాయింట్ల మేర పెంచనుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 2023లో ఆర్బీ వడ్డీ రేట్లను పెంచగా.. 2025లో తగ్గించింది. మూడేళ్ల తర్వాత ఇప్పుడు ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచింది.



ప్రెగ్నెంట్?గా ఉండి ఆ సినిమాలో స్పెషల్ సాంగ్ చేశా

బాలీవుడ్‌లో తనదైన అందం, అభినయంతో ఒక వెలుగు వెలిగిన ప్రముఖ నటి సోనాలి బింద్రే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అప్పట్లో అగ్ర హీరోల సరసన నటించి దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ, తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. అయితే, ఆమె కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిన ఒక సూపర్‌హిట్ పాట గురించిన ఆసక్తికర విషయాన్ని సోనాలి తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఈ వార్త ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.మహారాష్ట్రకు చెందిన మరాఠీ ముద్దుగుమ్మ అయిన సోనాలి బింద్రే, హిందీ చిత్రాలతో స్టార్ డమ్ తెచ్చుకున్నప్పటికీ మరాఠీ చిత్ర పరిశ్రమపై తన ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. కేదార్ షిండే దర్శకత్వంలో తెరకెక్కిన సంచలన విజయం సాధించిన మరాఠీ చిత్రం 'అగ బై అరెచ్చా!'. ఈ చిత్రంలో సోనాలి బింద్రే ప్రత్యేక గీతంగా నటించిన 'చమ్ చమ్ కర్తా హై నశీలా బదన్' సాంగ్ ఎంతటి సెన్సేషన్ సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పాటలో ఆమె చేసిన అద్భుతమైన డ్యాన్స్, హావభావాలు కుర్రకారును విపరీతంగా ఆకట్టుకున్నాయి.ఈ ఒక్క పాటతో ఆమెకు మరాఠీ ప్రేక్షకులలో దక్కిన క్రేజ్ అంతా ఇంతా కాదు. అయితే, ఇతని కెరీర్‌లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన ఈ పాట వెనుక ఒక ఆసక్తికరమైన నిజం దాగి ఉంది. ఈ పాటకు తాను ఒక్క రూపాయి కూడా పారితోషికం తీసుకోలేదని సోనాలి బింద్రే స్వయంగా వెల్లడించారు. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. "ఆ సమయంలో నాకు ఒక ఫోన్ కాల్ వచ్చింది. అప్పట్లో దర్శకుడు , చిత్ర యూనిట్ పూర్తిగా కొత్తవారమని చెప్పారు.ఈ ఒక్క పాటతో ఆమెకు మరాఠీ ప్రేక్షకులలో దక్కిన క్రేజ్ అంతా ఇంతా కాదు. అయితే, ఇతని కెరీర్‌లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన ఈ పాట వెనుక ఒక ఆసక్తికరమైన నిజం దాగి ఉంది. ఈ పాటకు తాను ఒక్క రూపాయి కూడా పారితోషికం తీసుకోలేదని సోనాలి బింద్రే స్వయంగా వెల్లడించారు. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. "ఆ సమయంలో నాకు ఒక ఫోన్ కాల్ వచ్చింది. అప్పట్లో దర్శకుడు , చిత్ర యూనిట్ పూర్తిగా కొత్తవారమని చెప్పారు.ఒక కొత్త సినిమాకు, కొత్త దర్శకులకు నా సహాయం మంచి బూస్ట్ లభిస్తుందని నన్ను కోరారు" అని గుర్తుచేసుకున్నారు. "కొత్త వారికి , మరాఠీ సినిమా రంగానికి మద్దతుగా నిలవాలనే ఉద్దేశంతోనే నేను ఆ పాట చేయడానికి అంగీకరించాను. ఆ చిత్ర యూనిట్‌కు సహాయం చేయాలనే ఉద్దేశంతోనే నేను ఆ పాటలో నటించాను తప్ప, దాని కోసం ఎలాంటి రెమ్యునరేషన్ తీసుకోలేదు. వాళ్లు అడిగిన వెంటనే నా వంతుగా నేను ఏది ఉత్తమంగా చేయగలనో అది చేశాను"



అప్పుడు ఆ హీరోయిన్‌ను చంపేయాలనిపించింది.

పేరుకు మలయాళం హీరోయినే అయినా తెలుగింటి ఆడపడుచుగా మారిపోయింది అనుపమా పరమేశ్వరన్. ఇప్పుడు తెలుగులో బిజి బిజీగా ఉన్న హీరోయిన్లలో అనుపమా కూడా ఒకరు. ఓవైపు స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తూనే మరోవైపు లేడీ ఓరియంటెడ్ సినిమాలకు సై అంటోందీ అందాల తార. గతేడాది ఏకంగా ఆరు సినిమాల్లో నటించి మెప్పించిన ఈ ముద్దుగుమ్మ ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాలతో అడియెన్స్ ను పలకరించింది. ఇప్పుడు క్రేజీ కల్యాణం అనే మరో సినిమాతో మన ముందుకు రానుంది అనుపమ. బద్రప్ప గాజుల తెరకెక్కించిన ఈ సినిమాలో అనుపమతో పాటు నరేష్ వీకే, తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. బూసమ్ జగన్ మోహన్‌రెడ్డి నిర్మించిన ఈ సినిమా ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకుంది. దసరా కానుకగా అక్టోబర్ 16న ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో చిత్ర బృందం ప్రమోషన్లలో స్పీడ్ పెంచింది. హీరోయిన్ అనుపమ కూడా వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తోంది. ఈ నేపథ్యంలో తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలను పంచుకుంటోంది.కాగా మలయాళ బ్లాక్‌బస్టర్ సినిమా 'ప్రేమమ్'ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది అనుపమ పరమేశ్వరన్. అయితే ఇదే సినిమాతో అనుపమకు మించి క్రేజ్ తెచ్చుకుంది న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి. ప్రేమమ్ సినిమా సయమంలో వీరి మధ్య మంచి అనుబంధం ఏర్పడింది. అయితే తాజాగా ఒక ఇంటర్వ్యూలో ప్రేమమ్ సినిమా గురించి మాట్లాడిన అనుపమ.. సాయి పల్లవి గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. 'ప్రేమమ్ సినిమా రిలీజ్ సమయంలో నా వయసు కేవలం 18 ఏళ్లు మాత్రమే. ఈ మూవీ నాకు లైఫ్ ఛేంజింగ్ మూమెంట్. అయితే ఆ

సీఎం విజయ్‌ను కలిసిన విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా..



ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ సినిమా రణబాలి. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా జంటగా నటించిన ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వంటి హిట్స్ తర్వాత వీరిద్దరు కలిసి నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. అక్టోబర్ 16న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ చేయనున్నారు. ఈ క్రమంలోనే కొన్నాళ్లుగా ఈ మూవీ ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇదివరకే ఎన్నో ఇంటర్వ్యూలలో పాల్గొని సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో గడిపిన సమయాన్ని గుర్తు చేసుకుంటూ విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో షేర్ చేసిన ట్వీట్ ఇప్పుడు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది."అత్యంత ఆత్మీయులైన విజయ్ దళపతితో గడిపిన సమయం ఎంతో అద్భుతంగా ఉంది. రోజంతా పని ఒత్తిడిలో ఉన్నప్పటికీ, ఆయన మమ్మల్ని ఎంతో ప్రేమతో ఆహ్వానించారు. అలాగే జీవితం, పని , ప్రపంచం పట్ల తన వ్యక్తిగత ఆలోచనలను పంచుకున్నారు. కేవలం ఒక్క భేటీతోనే ఆయన నాకు అత్యంత ఇష్టమైన వ్యక్తిగా మారిపోయారు. మళ్ళీ కలుద్దాం, నా ప్రేమ, గౌరవంతో విజయ్ దేవరకొండ" అంటూ ట్వీట్ చేశారు విజయ్. ఈ పోస్ట్ ప్రస్తుతం అభిమానులను ఆకట్టుకుంటుంది.ఇక రణబాలి సినిమా విషయానికి వస్తే.. ఈ చిత్రానికి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 16 ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమాను విడుదలైన సాంగ్స్, టీజర్, ట్రైలర్ ఆకట్టుకున్నాయి. స్వాతంత్రం రాకముందు రాయలసీమలో ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సినిమాగా తెరకెక్కించారు.



ఆరో వారం నామినేషన్లలో ట్విస్టులు..

బిగ్ బాస్ తెలుగు ఇంట్లో ఆరో వారం నామినేషన్ల సందడి మొదలైంది. ఈసారి నామినేషన్ ప్రక్రియలో వైల్డ్ కార్డు కంటెస్టెంట్ల పాత్ర కీలకంగా మారినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ఓజీ కంటెస్టెంట్ల మధ్యే నామినేషన్ల పోరు సాగనుండటంతో హౌస్‌లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నిన్నటి ఎపిసోడ్ లో రోహిత్, వంశీ, ఝాన్సీ మధ్య మాటల యుద్ధం గట్టిగానే జరిగింది. ఈ వారం నామినేషన్ ప్రక్రియలో కొత్తగా ఇంట్లోకి అడుగుపెట్టిన కంటెస్టెంట్లకు ప్రత్యేక అవకాశం ఇచ్చాడు బిగ్ బాస్. వారు ఇద్దరు పాత కంటెస్టెంట్లను ఎంపిక చేసుకుని టాస్కులో పోటీ పడేలా చేయాల్సి ఉంటుందని చెప్పాడు బిగ్ బాస్. ఈ పోటీలో విజయం సాధించిన కంటెస్టెంట్‌కు ఇద్దరిని నామినేట్ చేసే అవకాశం లభిస్తుందని తెలిపాడు.ఈ క్రమంలో శివ్.. త్రిగుణ్, రోహిత్‌లను ఎంపిక చేశాడు. ఇద్దరి మధ్య జరిగిన పోటీలో రోహిత్ విజయం సాధించాడు. దీంతో అతడికి ఇద్దరు హౌస్‌మేట్స్‌ను నామినేట్ చేసే అవకాశం దక్కింది. ఈ క్రమంలో వంశీ, ఝాన్సీలను రోహిత్ టార్గెట్ చేశాడు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా రోహిత్, వంశీ మధ్య మాటల యుద్ధం ఆసక్తికరంగా సాగింది. తన ఆటతీరుపై వంశీ చేసిన వ్యాఖ్యలకు రోహిత్ ఘాటుగా స్పందించాడు. వంశీ కూడా దానికి ధీటుగా మాట్లాడాడు. నామినేషన్ల విషయంలో తన తెలివిని ఉపయోగించి పాయింట్లు పెట్టారని రోహిత్ అన్నాడు.. తన గురించి మాట్లాడే విషయంలో హద్దులు దాటవద్దని వంశీ కౌంటర్ ఇచ్చాడు.ఇక తాను ఎలా మాట్లాడాలో కూడా రోహిత్ స్ట్రిక్ట్ ఇస్తాడా.? అని వంశీ ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం మరింత ముదిరింది. దీనికి స్పందించిన రోహిత్.. స్ట్రిక్ట్ ఇచ్చేంత అర్హత కూడా తనకు లేదని, తాను హీరోను కాదన్నట్టుగా వంశీ మాట్లాడుతున్నాడని అసహనం వ్యక్తం చేశాడు. మరోవైపు ఝాన్సీని కూడా రోహిత్ ప్రశ్నలతో ఇరుకున పెట్టే ప్రయత్నం చేశాడు. ఇమ్యూనిటీ వద్దని చెబుతున్నప్పుడు కెప్టెన్సీ ఎందుకు



ఓటీటీలో దుమ్మురేపుతున్న తెలుగు కామెడీ సిరీస్..

సోషల్ మీడియా తెగ ట్రెండ్ అవుతున్న క్రేజీ మూవీ.. తెలుగు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై కంటెంట్ ఓరియంటెడ్ వెబ్ సిరీస్‌లు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా యూత్ అండ్ ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్న సిరీస్‌లు రికార్డు స్థాయి వ్యూస్‌ను సొంతం చేసుకుంటున్నాయి. తాజాగా టాలీవుడ్ వర్గాల్లో ఎంతో ఆసక్తిని రేకెత్తించిన రొమాంటిక్ కామెడీ వెబ్ సిరీస్ 'లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' డిజిటల్ రంగంలో సరికొత్త సంచలనం సృష్టిస్తోంది.ప్రముఖ హాస్య నటుడు హర్ష చెముడు ప్రధాన పాత్రలో నటించిన ఈ 6 ఎపిసోడ్‌ల మినీ సిరీస్, ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక 'ఈటీవీ విన్'తో పాటు గ్లోబల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో ఏకకాలంలో స్ట్రీమింగ్ అవుతోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ సిరీస్ ప్రేక్షకులను కట్టిపడేస్తూ ఏకంగా 100 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి అరుదైన రికార్డును నమోదు చేసింది.ప్రముఖ హాస్య నటుడు హర్ష చెముడు ప్రధాన పాత్రలో నటించిన ఈ 6 ఎపిసోడ్‌ల మినీ సిరీస్, ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక 'ఈటీవీ విన్'తో పాటు గ్లోబల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో ఏకకాలంలో స్ట్రీమింగ్ అవుతోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ సిరీస్ ప్రేక్షకులను కట్టిపడేస్తూ ఏకంగా 100 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి అరుదైన రికార్డును నమోదు చేసింది.పెళ్లి మార్కెట్లో యువకులు ఎదుర్కొనే వాస్తవిక ఇబ్బందులు , సరదా సన్నివేశాల నేపథ్యంలో ఈ సిరీస్ తెరకెక్కింది. పల్నాడు ప్రాంతానికి చెందిన తేజ (హర్ష చెముడు) అనే అమాయక యువకుడు, తన లుక్స్ కారణంగా పెళ్లి చూపుల్లో రిజెక్షన్లు ఎదుర్కొంటూ ఉద్యోగం కోసం హైదరాబాద్ వస్తాడు. అక్కడ అతనికి ఆఫీస్‌లో ఎదురయ్యే ఊహించని పరిణామాలు, తన టీమ్ లీడ్ మధు (ఐశ్వర్య హోలక్కల్) తో ఏర్పడే లివ్-ఇన్ ఒప్పందం వంటి ఆసక్తికర మలుపులతో ఈ కథ నడుస్తుంది.హర్ష చెముడు తనదైన సెటిల్డ్ యాక్టింగ్ , సహజమైన కామెడీ టైమింగ్‌తో సిరీస్‌ను ముందుండి నడిపించారు. ఆయనతో పాటు ఐశ్వర్య హోలక్కల్ నటన ఆకట్టుకోగా, హైపర్ ఆది, శ్రీవిద్య , జీవన్ కుమార్ తమదైన పంచ్ డైలాగ్స్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నారు. రొటీన్ ఫార్ములా అయినప్పటికీ, ఎంటర్‌టైనింగ్ స్క్రీన్‌ప్లే కారణంగా వీకెండ్ బింజ్ వాచ్ చేయడానికి ఈ సిరీస్ యూత్‌కు చక్కటి ఆప్షన్‌గా నిలిచింది.జుశ్రీఅస్త్రఅఎశ్రీవ ధ్ఖిఎష్ఠఅశ్రీవతీ వీశీజ హర్ష చెముడు తనదైన సెటిల్డ్ యాక్టింగ్ , సహజమైన కామెడీ టైమింగ్‌తో సిరీస్‌ను ముందుండి నడిపించారు. ఆయనతో పాటు ఐశ్వర్య హోలక్కల్ నటన ఆకట్టుకోగా, హైపర్ ఆది, శ్రీవిద్య , జీవన్ కుమార్ తమదైన పంచ్ డైలాగ్స్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నారు. రొటీన్ ఫార్ములా అయినప్పటికీ, ఎంటర్‌టైనింగ్ స్క్రీన్‌ప్లే కారణంగా వీకెండ్ బింజ్ వాచ్ చేయడానికి ఈ సిరీస్ యూత్‌కు చక్కటి ఆప్షన్‌గా నిలిచింది.యూట్యూబ్ కామెడీ వీడియోలతో 'వైవా హర్ష'గా పాపులర్ అయిన హర్ష చెముడు, సహాయ నటుడిగా టాలీవుడ్‌లో తనకంటూ ఒక కారణంగా పెళ్లి చూపుల్లో రిజెక్షన్లు ఎదుర్కొంటూ ఉద్యోగం కోసం హైదరాబాద్ వస్తాడు. అక్కడ అతనికి ఆఫీస్‌లో ఎదురయ్యే ఊహించని పరిణామాలు, తన టీమ్ లీడ్ మధు (ఐశ్వర్య హోలక్కల్) తో ఏర్పడే లివ్-ఇన్ ఒప్పందం వంటి ఆసక్తికర మలుపులతో ఈ కథ నడుస్తుంది.హర్ష చెముడు తనదైన సెటిల్డ్ యాక్టింగ్ , సహజమైన కామెడీ టైమింగ్‌తో సిరీస్‌ను ముందుండి నడిపించారు. ఆయనతో పాటు ఐశ్వర్య హోలక్కల్ నటన ఆకట్టుకోగా, హైపర్ ఆది, శ్రీవిద్య , జీవన్ కుమార్ తమదైన పంచ్ డైలాగ్స్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నారు. రొటీన్ ఫార్ములా అయినప్పటికీ, ఎంటర్‌టైనింగ్ స్క్రీన్‌ప్లే కారణంగా వీకెండ్ బింజ్ వాచ్ చేయడానికి ఈ సిరీస్ యూత్‌కు చక్కటి ఆప్షన్‌గా నిలిచింది.యూట్యూబ్ కామెడీ వీడియోలతో 'వైవా హర్ష'గా పాపులర్ అయిన హర్ష చెముడు, సహాయ నటుడిగా టాలీవుడ్‌లో తనకంటూ ఒక

ఓటీటీలో ట్రెండ్ అవుతోన్న రేణూ దేశాయ్



సాధారణంగా కాశీ వెళ్లొచ్చిన వాళ్లు.. "కాశీలో అది వదిలిపెట్టాం, ఇది వదిలిపెట్టాం" అని చెబుతుంటారు. కానీ దర్శకుడు యమునా కిశోర్ గారు కాశీని చూసిన కోణం చాలా లోతైనది. "కాశీ మన నుంచి ఏమీ తీసుకోదు.. మన గుండెల్లో ఉన్న బాధను మాత్రమే తీసుకుంటుంది, తిరిగి మనకు స్వచ్ఛమైన సంతోషాన్ని ఇస్తుంది" అనే ఒక అద్భుతమైన తాత్విక థీమ్‌తో ఆయన కాశీ మజిలీ సినిమాను మలిచారు. మనిషి అంతరంగాన్ని ఆవిష్కరించే ఈ గొప్ప ఆలోచనే నేడు విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. తన 'డ్రీమ్ మర్చంట్స్' సంస్థ ద్వారా ఇప్పటివరకు 600కు పైగా అడ్వర్టైజ్‌మెంట్‌లను (యాడ్ ఫిల్మ్స్) రూపొందించిన అపారమైన అనుభవం దర్శకుడు డి. యమునా కిశోర్ గారి సొంతం. నిరంతరం గ్లామర్, హంగులతో కలర్‌ఫుల్‌గా ఉండే ఆ యాడ్ ప్రపంచం నుంచి కాసేపు బయటికి వచ్చి.. పూర్తిగా ఆధ్యాత్మిక వాసనలు గుబాళించేలా, మనసుకు హత్తుకునేలా ఈ సినిమా తీయడం ఆయనలోని అసలైన సృజనాత్మకతకు, వైవిధ్యానికి నిదర్శనం.రేణు దేశాయ్, శంకర్ ఇందుచూడన్ ప్రధాన పాత్రల్లో సహజమైన నటనతో ఆకట్టుకున్న ఈ సినిమా కోసం, దివంగత మహాకవి శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు రాసిన ఒక అపురూపమైన పాటను ఉపయోగించారు. కథలోని ఆత్మను ప్రేక్షకుడి గుండెల్లోకి చేర్చడానికి సిరివెన్నెల గారి సాహిత్యాన్ని ఎంచుకోవడం,

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.